పాలిస్తీనాపై ఇజ్రాయిల్ అక్రమ దాడిని ఆపాలి

వామపక్ష పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ: పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఆక్రమ దాడిని తక్షణమే నిలిపివేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేసాయి. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తూ శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ధర్నా చౌక్ వద్ద వామపక్ష పార్టీలు మానవహారం నిర్వహించాయి. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ మాట్లాడుతూ పాలిస్తీనా భూ భాగాన్ని ఇప్పటికే ఇజ్రాయిల్ ఆక్రమించిందని, మిగిలిన గాజా, వెస్ట్‌బ్యాంక్‌ను సైతం ఆక్రమించుకునేందుకు అమెరికా ప్రోద్భలంతో పాలిస్తానాపై ఇజ్రాయిల్ బాంబుల దాడికి దిగడం సరైనదికాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ భూభాగంలో ఉన్న చమురు నిక్షేపాలను తమ సొంతం చేసుకునేందుకు ఇజ్రాయిల్‌ను అమెరికా సృష్టించి తమ చెప్పుచేతుల్లో పెట్టుకొని పాలిస్తానా ప్రజలపై గత 50ఏళ్లగా దాడి చేస్తూనే ఉందన్నారు. ఇజ్రాయిల్ దాడిని ప్రపంచమంతా ఖండిస్తున్నా మన దేశ ప్రధాని యుద్ధోన్మాదుల పక్షాన మద్దతుగా నిలవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. యుద్ధం కారణంగా పాలిస్తీనా ప్రజలు ఇప్పటికే పది వేల మందికి పైగా మరణించారని, అందులో ఆరువేల మందికిపైగా మహిళలు, పిల్లలే ఉన్నారని గుర్తుచేసారు. తక్షణమే ఈ యుద్ధం ఆపకపోతే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు భారీగా పెరగడంతో పాటు పర్యావరణ దుష్పరిణామాలు తీవ్రంగా పెరిగి ప్రపంచ దేశాలకే పెనుముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్, వామపక్ష పార్టీల నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, ఎండి బేగం, ఎం.సుబ్బారావు, సిఎన్ క్షేత్రపాల్, దేవా, వాసుదేవరావు, ఎస్‌కె రెహమాన్, యు.ఎస్.ఎన్.రాజు, పి.మణి, జిఎస్‌జె అచ్యుతరావు, కె.పెంటారావు, కె.సత్యాంజనేయ, వి.కృష్ణారావు, ఎం.మన్మధ రావు, వై.రాజు, కె.వనజాక్షి, ఎ.దేముడమ్మ, బి.పుష్ప లత, గజి కాసులరెడ్డి, ఎన్.నాగభూషణం, ఎ.ఆదినారా యణ, ఎ.రవి, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గీతం విద్యార్థులకు ఫెడరల్ బ్యాంక్ బంపర్ ఆఫర్

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో శుక్రవారం ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఫెడరల్ బ్యాంక్ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులను బంపర్ ఆఫర్‌గా భారీ వేతనంతో ఎంపిక చేసుకుంది. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులకు ఫెడరల్ బ్యాంక్ రూ.14.38 లక్షల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసిందని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజుల తెలిపారు. విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు అభినందించారు.

ఆవలో చేప పిల్లల విడుదల

విశాలంధ్ర - అచ్యుతాపురం: మండలంలోని కొండకర్ల ఆవలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 3,60,000 వేల చేప పిల్లలను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా శుక్రవారం ఆవలో విడిచిపెట్టారు. ఈ కార్య క్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి.ప్రసాద్, జిల్లా మత్స్యకార ప్రెసిడెంట్ మాత గురునాథ్, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవితేజ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల నుండి సొమ్ము రికవరీ చేయండి

విశాలాంధ్ర - కె.కోటపాడు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. మస్టర్ల నమోదులో స్వల్పంగా దిద్దుబాట్లు ఉన్నాయని, ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకూడదని అదనపు పీడి రోజారాణి హెచ్చరించారు. గవరపాలెం, ఆర్లి, పోతన వలస, చౌడువాడ ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి రూ.2,000ల నుండి రూ.3500 వరకు రికవరీ చేయాలని ఆమె ఆదేశించారు. కాగా రికార్డుల నిర్వహణ బాగుందని పీడీ ప్రశంసిం చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-2023 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 32 పంచాయ తీలలో ఖర్చుకు సంబంధించి గత నెల 25వ తేదీ నుండి ఈ నెల9వ తేదీ వరకు 15 రోజులపాటు తనిఖీ నిర్వహించి గుర్తించిన అంశాలను సామాజిక తనిఖీ బృందం చదివి వినిపించారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. 656 పనులకు సంబంధించి రూ. 8 కోట్ల 13 లక్షల ఖర్చు, పంచాయతీరాజ్ శాఖ 94 పనులకు సంబంధించి రూ.5 కోట్ల 10 లక్షలు, ఆర్డబ్ల్యూఎస్ఎస్ మూడు పనులకు సంబంధించి రూ.3లక్షల 27వేలు, అటవీశాఖ 11 పనులకు సంబంధించి 17 లక్షల ఖర్చును వివరించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, అడిషనల్ పి.డి.రోజారాణి, అంబుడ్స్ మెన్ చిన్నయ్యదొర, ఎంపీడీఓ డాక్టరు శచీదేవి, ఈవోపిఆర్డి (ఇన్చార్జి ఎంపిడిఓ) ప్రసాద్, ఎస్..ఆర్.పి.సామాజిక దానికి సూర్యనారాయణ, ఏపీవోలు వసంత కుమార్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభ స్వామి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - పద్మనాభం: అనంత పద్మనాభ స్వామి మూల విరాట్‌కి కుంతి మాధవస్వామి మూలవిరాట్‌కి వేద పండితుల ఆధ్వర్యంలో పవిత్రాల సమర్పణ వైభవంగా నిర్వహించారు. పవిత్ర ఉత్సవాల్లోని మూడో రోజున స్వామి వారికి ముందుగా విశ్వేక్షణ పూజ, పుణ్యాహవాసనం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి నానాజీ బాబు, పద్మనాభం సర్పంచ్ తాళాడ పాప, వద్దు దంపతులు పాల్గొన్నారు.

కొటాన రాముకు ముమ్మన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పెందుర్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెందుర్తి నియోజక వర్గం అధికార ప్రతినిధిగా కొటాన రామును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కొటాన రామును జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్క రించి, పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటరుతో పాటు వైసీపీ నాయకులు అంగటి సూరిబాబు, కంచిబోయిన సంతోష్, బొడ్డు దేముడుబాబు, కొత్తపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

కొయ్యూరు స్పందనకు విశేష స్పందన

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు/కొయ్యూరు: కొయ్యూరు మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రికార్డు స్థాయిలో 318 విన్నపాలు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్, ఐటీడీఏ పిఓలతో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సమస్యను నాణ్యవంతంగా పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, జేసీ జే.శివ శ్రీనివాసు, ఎంపీడీఓ లాలం సీతయ్య, తహాశీల్దార్ సిహెచ్ తిరుమలరావు, ఎంపిపి బదుగు రమేష్ బాబు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జి.అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పరీక్షలో 9 మంది బాలురు, 16 మంది బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యా యులు వివిఎన్‌బి.దేవ వర్మ జన విజ్ఞాన వేదిక తరుపున పరిశీలకులుగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో ఎ.ప్రసాదరావు, గాసన్న, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మార్కెటింగ్ విధానాన్ని కొత్త పుంతలు తొక్కించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ మార్కెటింగ్ విధానాలు మూలంగా అత్యంత కష్ట కాలంలో ఉందని, దీనిని అధిగమించి కొత్త పుంతలు తొక్కించాలని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో నాన్ ఎగ్జిక్యూటివ్‌గా జాయిన్ అయి నేడు డైరెక్టర్ (కమర్షియల్)గా అర్హత సాధించిన ప్రసాద్‌ని వారి కార్యాలయంలో కలసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, కార్యదర్శవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి పీఎస్‌ను సందర్శించిన సీపీ

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి పోలీస్ స్టేషన్‌ను సీపీ రవిశంకర్ సందర్శించారు. స్టేషన్ మొత్తం ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. పర్యాటకుల రక్షణ కోసం భీమిలి టూరిస్ట్ పోలీసు స్టేషన్‌లో సిబ్బంది పర్యాటకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్శనలో ఏసీపీ (ఎస్.బి), స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

పాయకరాని చెరువులో చేప పిల్లలు విడుదల

విశాలాంధ్ర - పాయకరావు పేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో భాగంగా మత్స్య సంపద అభివృద్ధి చేసేందుకు సుమారు 25 వేలు చేప పిల్లలను పాయకరాని చెరువులో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మాతా గురునాథరావు, ఇసరపు తాతారావు, వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, జగతా శ్రీను, పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, పల్యాల లచ్చబాబు, పల్లెల వెంకట్, యజ్జల సత్యనారాయణ, ఎఫ్‌డీఓ శృతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజా వాలంటీర్ బ్లడ్ డొనేషన్ వైద్య బృందం, డాక్టర్ అరుణ ఎగ్జిక్యూటివ్ మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో 25 మంది ఆదర్శ్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టీ తీయోపిల్లస్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓలు అచ్చమ్మ, మం జుల, గౌతం బాబు, మీడియా కమ్యూనికేషన్ మేనేజర్ గీత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, బ్లడ్ డోనర్స్ కౌన్సిలర్ టి.శ్రీనివాస్, టెక్నికల్ సూపర్వైజర్ రాకేష్, ల్యాబ్ టెక్నీషియన్స్ గంగాధర్, గౌరీ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రైమ్ 2.0 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో ఇక్కట్లు

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రైమ్ 2.0 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ విధానాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రజలకు మరింత సులభంగా, శీఘ్రంగా రిజిస్ట్రేషన్లు అయ్యేటట్లు దళారీలతో ప్రమేయం లేకుండా నేరుగా డాక్యుమెంట్ రైటర్లు మధ్యవర్తులు అవసరం లేనివిధంగా ఎవరి దస్తావేజులు వారే తయారు చేసుకునే విధంగా ప్రైమ్ 2.0 అనే నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ప్రభుత్వం అనుకున్న విధంగా ఎవరి దస్తావేజులు వారే తయారు చేసుకోవడం అంత ఈజీ కాదని ప్రజలు అంటున్నారు. ఈ కొత్త విధానం వల్ల అనేక రకాల టెక్నికల్ సమస్యలు రావడం గత ఐదు రోజుల నుంచి రిజిస్ట్రేషన్‌లు అవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధానంలో దస్తావేజులు తయారు చేసుకోవడానికి పూర్తి అవగాహన ప్రజలకి ఏమాత్రం లేదు సరి కదా అవగాహన ఉన్నవారు ఎవరైనా దస్తావేజులు తయారు చేయించుకోవాలంటే నిత్యం సాంకేతిక సమస్యలు, ముందే నిర్దేశించి ఫార్మాట్లో ఉన్న అన్నిటికి నూతన విధానం వల్ల అందుబాటులో అవగాహన లేకపోవడం వలన రిజిస్ట్రేషన్ జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య చేపట్టిన రీ సర్వే కొన్ని గ్రామాల్లో పూర్తయింది. ఎల్‌పీఎం నెంబర్లు అన్నింటికి అందుబాటులో లేవు కానీ ప్రభుత్వ సాఫ్ట్వేర్‌లో నిర్దేశించిన మేరకు ప్రతి దస్తావేజులో సర్వేనెంబర్‌కి ఎల్పీఎం కంపల్సరి చేయడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకి వెళ్లడం లేదు. గతంలో రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ అయి ఉంటే ఆ ఆస్తిని ఆనందపురంలో రిజిస్ట్రేషన్ చేయాలనుకుంటే ముందుగా స్లాట్ బుక్ చేసుకుందామనుకున్నా అవడం లేదని వాపోతున్నారు. దస్తావేజు తయారు చేయించుకునే వారు 15 సెంట్లు తయారు చేసుకుంటే అది సాంకేతిక సమస్య వల్ల 17 సెంట్లు చూపిస్తుందంటున్నారు. ఈ అన్నింటిని అధిగమించి ఏదోరకంగా ముందుకు వెళ్దామంటే దస్తావేజులు సాఫ్ట్వేర్ మొరాయిస్తుందని చెబుతున్నారు. గతంలో ఐదు నిమిషాల పని ఇప్పుడు రెండు లేక మూడు గంటలు పడుతోందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ మేల్కొని ప్రైమ్ 2.0 కొత్త విధానాన్ని నిర్మూలించి పాత పద్ధతిని కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థుల సమస్యకు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థుల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించింది. సంవత్సరాంతం తరబడి పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు సత్వర ఉపశమనం చూపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపడానికి కృషిచేసారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు మధ్యలో వ్యక్తిగత, అనారోగ్య కారణాలతో ఒక సంవతసరం విద్యకు దూరమవుతున్నారు. వీరు తిరిగి ప్రవేశం పొందడం డిగ్రీ పూర్తి చేయడం జరుగుతోంది. వీరు తొలుత ప్రవేశం పొందిన సమయంలో ఉన్న సిలబస్, రెండవ పర్యాయం ప్రవేశం పొందినపుడు ఉన్న సిలబస్‌లలో వ్యత్యాసం ఉండటంతో విద్యార్థికి సర్టిఫికేట్ జారీలో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ సమస్య కొద్దిరోజుల క్రితం రిజిస్ట్రార్ దృష్టికి వచ్చింది. దీనిని పరిశీలించిన అనంతరం ఏయూ పరీక్షల విభాగం డీన్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, బిఓఎస్ చైర్మన్లను పిలచి ఈ రోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వీరంతా సుదీర్ఘంగా చర్చించి పలు పరిష్కారాలను సూచించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే విధంగా నిర్ణయం తీసుకోవాలని అందరూ నిర్ణయించి సుదీర్ఘంగా చర్చించి నూతన విధానాన్ని రూపకల్పన చేసారు. దీనిని అకడమిక్ సెనేట్ సమావేశంలో ఉంచి ఆమోదించి విద్యార్థులకు అమలు చేస్తారు. తద్వారా మధ్యలో చదువు ఆపివేసి తిరిగి చదువుకుని డిగ్రీ పూర్తిచేసే వందలాది మంది విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తంగా నిలవనుంది. అధికారులు ఈ దిశగా ఆలోచన చేయడం పట్ల అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్ సైతం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, పీజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, డాక్టర్ వి.ఎస్.కృష్ణ, ఏ.వి.ఎన్, ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాల్స్, పరీక్షల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో అనుమతులు లేకుండా బాణసంచా అమ్మకాలు చేపడితే తగిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై మహమ్మద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రతి చోట తనిఖీలు చేపడతామని అన్నారు. దీపావళి బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

75 కేజీల కంచు హనుమంత వాహనం విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ దేవస్థానంలో ఒక భక్తుడు సుమారు 75 కేజీల కంచు హను మంత వాహనాన్ని విరాళంగా సమర్పించారు. ఆలయ ఈఓ. ఎస్.శ్రీనివాస్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, ఆలయ స్థానాచార్యులు డాక్టర్ రాజగోపాల్, అర్చక బృందం ఆలయ ధర్మకర్త దినేష్ రాజు హనుమంత వాహనానికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. వీరితో ఆలయ డీఈఓ. సుజాత, ఏఈఓ భ్రమరాంబ, పర్యవేక్షకులు రమణ తదితరులు ఉన్నారు.

భారతీయ కళలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం: బాలల దినోత్సవాన్ని పుర స్కరించుకొని గోపాలపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, సంగీతం, కళలపై వ్యాసరచన పోటీలు గోపాలపట్నం కళాసేవా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపాలపట్నం కళాసేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, కళలకు భారతదేశం పుట్టినిల్లు అన్నారు. నేటి యువత కళల పట్ల ఆసక్తి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోరకల రామదాసు, మాజీ అధ్యక్షులు చందు సుబ్బారావు, కమిటీ సభ్యులు ఎం.వి.వి.ఎన్.శ్రీనివాస్, భాస్కర్ పాణిగ్రహి, ధనపాల్ గజేంద్ర పాల్గొన్నారు.

ఈదులుబయలులో పల్లెనిద్ర

విశాలాంధ్ర - చింతపల్లి: వైకాపా తలపెట్టిన పల్లెనిద్ర కార్యక్రమం రెండవ రోజు మండలంలోని చౌడుపల్లి పంచాయతీలో వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌడుపల్లి పంచాయతీ సర్పంచ్ గెమ్మెల లలిత స్వగ్రామమైన ఈదుల బయలు గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా రవితో కలిసి వైకాపా కన్వీనర్లు, సింహాచలం మత్స్యలింగం సైతాన్ కరుణానిధి కార్తీక్, గ్రామమునసబు భీమరాజు పాస్టర్, పేతురు పాస్టర్, కన్నబాబు, లక్ష్మణరావు లతోపాటు గృహసారథులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు

విశాలాంధ్ర - సాగర్ నగర్: జీవీఎంసీ ఎనిమిదవ వార్డు పరిధిలో సాగర్ నగర్ బీచ్ రోడ్‌లో గతంలో జి20 సదస్సుకు కోటి రూపాయలు వెచ్చించి మొక్కలు, రోడ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటివరకు మరుగుదొడ్లు పర్యాటకులకు నిరుపయోగంగా ఉన్నాయి. అవి అలంకారప్రాయంగా ఉన్నాయి. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి మరుగుదొడ్లను ఉపయోగించాలని పర్యాటకులు కోరుతున్నారు.

రైతులను ఆదుకోవడంలో విఫలం

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్రంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని రైతులకు మద్దతుగా పేట సూదిపురం నుంచి సర్వసిద్ధి మీదుగా యస్.రాయవరం తహసీల్దార్ కార్యాలయం వరకు కరువు పరిస్థితులపై పాదయాత్ర చేపట్టారు. తహశీల్దార్ విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో సాగు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. యస్.రాయవరంలో వరహా నదిపై గ్రోయిన్‌లు మరమ్మతులు చేయకపోవడంతో నీరు సరఫరా కాకపోవడం వల్ల వేసిన వరినారులు ఎండిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ ఎంపీపీ యేజర్ల వినోద్ రాజు, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, టిడిపి సీనియర్ నాయకులు కందుల వేంకటే శ్వరరావు, గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, పల్లెల బుజ్జి, కొప్పిశెట్టి బుజ్జి, రావి రమణబాబు, వీసం గోవిందు, వజ్రపు శంకరరావు, కరణం శివ పాల్గొన్నారు.

డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ అమలు చేయాలి

విశాలాంధ్ర - పరవాడ: ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేసి మూడు నెలలు కావస్తున్నా నేటికీ అమలు చేయకపోవడం దుర్మార్గమని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీపీసీ మెయిన్ గేటు వద్ద టీఎన్‌టీయుసి, సీఐటీయు, బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. యాజమాన్యం స్పందించి తక్షణమే అగ్రిమెంట్ అమలు చేయాలని నినాదాలు చేశారు. యూనియన్ నాయకులు మాసవరపు అప్పలనాయుడు, గనిశెట్టి సత్యనారా యణ, బొట్ట రమణ తదితరులు మాట్లాడారు. ఎన్టీపీసీ యాజమాన్యం కార్మిక చట్టాలను, కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. కార్మికులకు ఎన్టీపీసీ లోగోతో కూడిన ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బంగారు బాబు, ఆలీ, నంబారు రమణ, ఎస్.దేముడు, ఎం.శ్రీను, పి.గోవిందరాజు, ఆర్‌ఆర్ నాయుడు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో పనిచేయాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వేతనదారుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సామాజిక బాధ్యతతో అందరం పని చేయాల్సి ఉంటుందని జిల్లా అడిషనల్ పిడి గిరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులతో పాటు, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఎస్ఎంఐ, ఉద్యానవన శాఖ పండ్ల పెంపకం, పించన్‌దారులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. కందిత కాలువలు, మట్టి రోడ్లు, మెట్ట పిల్లల భూములు చదును పనులకు రూ.21.10కోట్లు జరగగా, గిరిజన సంక్షేమ శాఖ పనులకు రూ.21.51 కోట్లు, ఎస్ఎంఐ శాఖకు జరిగిన పనుల్లో భాగంగా రూ.14 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.2.10 కోట్లు ఉపాధి హామీ ద్వారా పనులు వేయించడం జరిగిందని ఆయన అన్నారు. నిర్మల, అడిషనల్ ఏవివో వైవి రావు, ఎంపీడీవో ఉషారాణి, ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి సభ్యురాలు జానకమ్మ, ఉప ఎంపీపీలు ఆనందరావు, లలిత, ఏపీవోలు దొరబాబు, సంగం నాయుడు పాల్గొన్నారు.

13 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - అరకులోయ: గంజాయి తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎక్సైజ్ సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో తనిఖీ చేపట్టగా తరలిస్తున్న 13 కిలోల గంజాయిని శుక్రవారం పట్టుకున్నట్లు అరకు లోయ ఎస్సై సతీష్ తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పోలీసు సిబ్బందితో తనిఖీలు చేసి ఆరు వ్యక్తులను అరెస్టు చేసి 13 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో బెంగళూరుకి చెందిన ఇద్దరు నిందితులు, దుంబ్రిగుడ మండలం కించుమండ పంచాయతీకి చెందిన నలుగురు వ్యక్తులుగా గుర్తించామని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : 3వ అంతస్తు, బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫ్ పూనె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూనె-411014
బ్రాంచ్ ఆఫీస్ :1వ అంతస్తు, 4-2-24, సునీల్ బిల్డింగ్, ఎ టు జెడ్ మెగా ఎంపోరియం పైన, ప్రకాశం రోడ్డు, మెయిన్ రోడ్డు, తుని - 533401, ఆంధ్రప్రదేశ్

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగాపెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర చార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పీఏలుగా) మారిపోయినవి. ఇందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు/స్థిర ఆస్తి/ నిర్బంధం విధించే ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
బ్రాంచ్: పూనే, లోన్ అగ్రిమెంట్ నం: P6I3PBL3306635 1. రమణ ఏజెన్సీస్, దీని యజమాని పాలూరి శివ చిరునామా: సర్వే నం.145, షాప్ నం.01, శ్రీ ప్రకాష్ స్కూల్ ఎదుట, పి.ఎల్.పురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-431126. ఫోన్: 9948084823, ఇ-మెయిల్: SIVAJAMES823@GMAIL.COM మరియు చిరునామా: ఎస్.నం. 58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (వికెపి), నక్కపల్లి (ఎం), విశాఖ జిల్లా-531126.నందు కూడా. 2. పాలూరి శివ తండ్రి పాలూరి దొంగబాబు, చిరునామా 3-78, ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531126, ఫోన్:9948084823, ఇ-మెయిల్: SIVAJAMES823@GMAIL.COM, 3. రెడ్డి స్వాతి , పాలూరి స్వాతిగా కూడా తెలుసు భర్త పాలూరి శివ, చిరునామా 3-78, ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531126, ఫోన్: 9948084823, ఇ-మెయిల్: SIVAJAMES823@GMAIL.COM	ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి (ఎం), ఉద్దండపురం (వికెపి), హనుమాన్ విగ్రహం దగ్గర, ఎస్.నం.58/11లో ఉన్న 272 చదరపు గజాల విస్తీర్ణపు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: పి. శ్రీను & దివానం స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రామాల మస్సియ్య ఇల్లు.	21.10.2023 రూ. 33,37,978/- (ముప్పైమూడు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) 21.10.2023 నాటికి

అందజేయబడని నోటీసు(లు)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా ఇందుమూలముగా సూచించడమైనది.

తేది: 10-11-2023, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం

విశాలాంధ్ర - ఆనందపురం: వాలంటీర్ల ఉద్యోగ భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పిస్తుందని భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆనందపురం మండలం బోని గ్రామపంచాయతీలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా నియోజవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆడప లవరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, రౌతు శ్రీను, సర్పంచ్ బోని అప్పలకొండ, ఎంపీటీసీ బోని పార్వతి, లెంక రాంబాబు పాల్గొన్నారు.

డైట్‌లో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్) నందు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల విద్యార్థులకు 'డైట్ లిటరరీ కల్చర్' కమిటీ నిర్వహించిన మండలా ఆర్ట్స్, దియా పెయింటింగ్స్ వంటి పోటీలలో అధికసంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా దీపావళి జ్యోతిని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ వెలిగించి కల్చరల్ ఈవెంట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు పాల్గొన్నారు.

గవరపలెం రవీంద్ర భారతి పాఠశాలలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగించి నిజమైన దీపావళికి అర్థం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీష్, జోనల్ ఇన్‌చార్జి వెంకటేష్, సీజీఎం వసంత, జీఎం రమ్య, ఏజీఎం మూర్తి, డిఐ గోవింద్ పాల్గొన్నారు.

కస్తూర్భా పాఠశాలను సందర్శించిన ఈఎండీపీ అమెజాన్ కేంద్ర బృందం

విశాలాంధ్ర - ఆనందపురం: విద్యార్థులకు పాఠశాల నుండి వ్యవస్థాపక మనస్తత్వాన్ని అభివృద్ధి చేయుటకు ఉద్దేశించి తొమ్మిదో తరగతి విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అమెజాన్ కేంద్ర కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం ఆనందపురం మండలంలో నేలతేరు కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో అమెజాన్ కేంద్ర సభ్యులు సారా హుస్సేన్, జొన్నలగడ్డ జైవర్ధన్, చాగంటి బ్రహ్మం, అగ్నిహోత్ర శర్మ, కాకర నరేష్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి: శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ వి తారకేశ్వర రావు ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యభామ శ్రీకృష్ణునితో కలిసి నరకాసురుని వధించిన రోజు నరక చతుర్దశి అని ఆ మరుసటి రోజు దీపావళిగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపాలతో అలంకరించిన వేదిక అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీన్ ఎస్ వి గోవిందరావు, అసిస్టెంట్ డీన్ హఫసా, ప్రైమరీ ఇన్చార్జ్ ఎస్.రాజలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ టి శోభ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉత్తరాంధ్ర పాఠశాలల ఏ జీ ఎం ఎం వి సురేష్, పాఠశాల రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ ఈ దీపావళి కాలుష్య రహిత దీపావళిగా జరుపుకోవాలని సందేశం ఇస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలం పెదవలస గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్‌హెచ్-5 జాతీయ రహదారి విస్తరణలోఓ భాగంగా రోడ్డుకు ఇరువైపులా అటవీ భూమి పరిధిలోఓ ఆర్‌ఓఎఫ్ పట్టా భూమిలో కాఫీతోటలపై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పెదవలస ఉప సర్పంచ్ కొయ్యూరులో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పెదవలస గ్రామం నుండి రంపుల గ్రామం వరకు హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా అటవీ భూమి పరిధిలో హైవే రోడ్డులకు ఇరువైపులా ఉన్న కొండపోడు భూములలో కాఫీతోటలు ఎకరానికి, సెంట్ల రూపంలో కోల్పోతున్నందున గతంలో సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూశాఖ ద్వారా వీఆర్వో సమక్షంలో సర్వే చేయడం జరిగిందన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆర్‌ఓఎఫ్ పట్టా కాఫీ రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లిస్తుందని చెప్పారన్నారు. పెదవలస పంచాయతీ పరిధిలో ఉన్న అటవీ భూమి పరిధిలో రోడ్డులకు ఇరువైపులా ఉన్న కాఫీ తోటలకు గాను మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతీ రైతుకు అటవీ హక్కు పట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూశాఖ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. హైవే రోడ్డు విస్తరణ కారణంగా రోడ్డుకు ఇరువైపులా కాఫీ తోటలు కోల్పోతున్న, కాఫీ తోటల తలసరి ఆదాయంపై ఆదాయం పై బతుకుతున్న అర్హులైన కాఫీ రైతులకు నష్టపరిహారం మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.

13న స్పందనకు సెలవు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఈ నెల 13వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా సోమవారం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి విదితమే. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి, జిల్లా ప్రధాన కేంద్రానికి రావద్దని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

శరవేగంగా భవన నిర్మాణం

విశాలాంధ్ర - సీలేరు: పర్యాటకులకు అటవీ ఉత్పత్తుల అందుబాటులో తీసుకు రావడానికి జీసీసీ అధికారులు చర్యలు చేపట్టారు. జీకేవీధి మండలం సీలేరు పెట్రోల్ బంకు సమీపంలో అటవీ ఉత్పత్తులు విక్రయాలు జరపడానికి నూతన భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుపుతున్నారు. భవన నిర్మాణ పనులు డిసెంబరు చివరలోపు పూర్తి చేసి అందుబాటులో తీసేయడానికి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేసే దిశగా డిసిసి మేనేజర్ మల్లేశ్వరరావు చర్యలు చేపట్టారు. భవన నిర్మాణ పనులు పూర్తయితే జనవరి నుంచి జిసిసి ఉత్పత్తులు విక్రయాలు అందుబాటులో తీసుకొస్తామని డిసిసి మేనేజర్ మల్లేశ్వరరావు తెలిపారు.

జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర - జికెవీధి: జికెవీధి మండలం గూడెంకొత్తవీధి సచివాలయం-1లో శుక్రవారం జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి జగన్ చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. మరలా అభివృద్ధి, సంక్షేమం కోసం జగన్‌ను సిఎం చేయాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేగా మరలా భాగ్యలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు బబ్బిలి లక్ష్మణ్, పార్టీ అధ్యక్షులు బోయిన కుమారి, ఎంపిటిసిలు నాగమణి, రాజులమ్మ, దావూద్, కో ఆప్షన్ మెంబర్ అరుణ్, మండల యూత్ ప్రెసిడెంట్ చిన్నారావు, వలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

ఉక్కు పోరాటాన్ని ఆపేది లేదు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కును రక్షించుకునే వరకు పోరాడుతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధి కే.రామకృష్ణ అన్నారు. కూర్మన్న పాలెం జంక్షన్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిఖరంలో 1002వ రోజు స్టీల్ ఎస్ఎంఎస్ విభాగం కార్మికులు ఈ దీక్షలో పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఎన్ని రోజులైనా పోరాడతామని అన్నారు. ఈ దీక్ష శిఖరంలో రాజబాబు, బి అప్పారావు, పూర్ణ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

అర్హులైన వారి ఓట్లు తొలగించొద్దు

విశాలాంధ్ర - గాజువాక: జిల్లాలో తప్పులు లేని సమగ్ర ఓటరు జాబితా రూపొందించాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో జాగ్రత్త వహించాలని ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సూచించారు. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితాపై అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు, సూపర్ వైజర్లతో వివిఎంఆర్డిఏ బాలల ప్రాంగణంలో అవగాహన సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ ప్రకారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై ఆరా తీశారు. ఓటర్ల జాబితా సవరణలో, డూప్లికేట్ ఓట్ల తొలగింపులో అనుసరించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించారు. సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, ప్రత్యేక ఉప తహసీల్దార్ లక్ష్మారెడ్డి , తహశీల్దార్లు, బీఎల్వోలు, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం చూపించకుండా ప్రహరీ నిర్మాణమెలా..?

విశాలాంధ్ర - రాంబిల్లి: రాంబిల్లి మండలం పెద్దకల వలాపల్లి గ్రామంలో బాధిత ప్రజలు గత కొన్ని రోజులుగా డి ఆర్‌డిఓ సంస్థకు సంబంధించిన ప్రహరీ నిర్మాణ పనులు చేపడుతున్న సమీప ప్రదేశంలో టెంటు వేసుకుని నిరసన తెలుపుతున్న శిబిరాన్ని శనివారం సిపిఎం మండల కన్వీనర్ జి.దేముడునాయుడు సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత ప్రజలు మాట్లాడుతూ తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రహరీ గోడ నిర్మిస్తే, భవిష్యత్తులో తాము ఉపాధి పనులు చేసుకోవడానికి, త్రాగునీటి ట్యాంక్, బోర్లు కూడా ఆ గోడ లోపలే ఉన్నాయని, వర్షాలు పడి పంట పొలాలు ముంపు గురైనప్పుడు, పశువులను ఈ మెట్ట ప్రాంతంలోని పెంచుకొని జీవించే వాళ్ళమని ప్రశ్నించారు. చిన్నకలవల పల్లి, కేజీ పాలెం గ్రామాలకు వెళ్లడానికి రహదారి లేకుండా పోతుందని, వై.లోవ గ్రామంలో గల పొలాలకు వెళ్లడానికి, దారి ఉండదని వాపో యారు. కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ జి.దేముడు నాయుడు, అనకాపల్లి ఆర్డీవో ఏ.జి.చిన్నకృష్ణ, కలెక్టర్ సమావేశంలో ఉండటంతో ఇంచార్జ్ ఆఫీసర్ రవి కుమార్ కి గ్రామ మాజీ ఎంపీటీసీ రావిదేవుళ్ళు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి,జి.కోటేశ్వరరావులు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బాధిత ప్రజలు పాల్గొన్నారు.

డిఆర్‌డిఓ అనేది భారత ప్రభుత్వంలో రక్షణ శాఖకు సంబం ధించిన అత్యున్నత సంస్థ కనుక ఆ సంస్థకు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణమనేది ఆపడం సమంజసం కాదని, బాధిత ప్రజల సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తాం.

- ఎ.జి.చిన్నికృష్ణ,రెవెన్యూ డివిజన్ అధికారి

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

విశాలాంధ్ర - చింతపల్లి :- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ చింతపల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శుక్రవారం పాడేరు శాసనసభ్యురాలు కే భాగ్యలక్ష్మి ని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి గృహం వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బితి వనరాజుల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నందున గిరిజనేతర జర్నలిస్టులకు 1/70 అమలులో లేని చోట స్థలాలు కేటాయించాలని అన్నారు. జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, చింతపల్లి జీకే వీధి వైకాపా మండల అధ్యక్షులు మోరి రవి, బొబ్బిలి లక్ష్మణ్ ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధార్లక్ష్మి చిందాడ జయలక్ష్మి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాంబిల్లి: మండలంలో గల పంచదార్ల గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం పార్టీ నాయకులు జన సైనికులతో కలిసి పార్టీ జెండాను గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జెండాను ఆవిష్క రించడం చాలా సంతోషదాయకమైన విషయ మన్నారు. అనంతరం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కిట్లను జనసైనికులకి అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, సీనియర్ నాయకులు పైల రామునాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు చొప్పా శ్రీను, పొట్నూరి శివశంకర్, చోడిపల్లి అప్పా రావు, మంగరాజు, చోడిపిల్లి గంగరాజు, ఉరిటి నానాజీ, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిబాబు పాల్గొన్నారు.

పేదల కోసం పుట్టిన కారణజన్ముడు జగన్

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పుట్టిన కారణజన్ముడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని వెంకటనగరం గ్రామంలో జగనే ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గొల్ల బాబూరావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే చదువుతోనే సాధ్యమని, అటువంటి చదువు కోసం రూ. 50వేల కోట్లు నాడు - నేడు పథకం ద్వారా ఖర్చు చేశారని తెలిపారు.

సముద్ర తీరంలో జెట్టీల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైకాపా జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అన్నారు. రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జెడ్పిటిసి లంక సూర్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, వైస్ ఎంపీపీ పల్లెల మణికంత స్వామి, మాతా గురునాథరావు, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, దేవవరపు వెంకటేశ్వరరావు, దేవవరపు రాజేష్ ఖన్నా, పల్యాల లచ్చబాబు, పల్లెల వెంకట్, గెడ్డమూరి శ్రీనివాసరావు, యజ్జల సత్యనారాయణ, పక్కుర్తి లోవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెల్లర్ సెలబ్రేషన్‌గా అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమెజాన్ ఈరోజు తన నెల రోజుల గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 దేశంలో ఆ చివరి నుంచి ఈ చివరి వరకూ ఉన్న తన కస్టమర్‌లు, విక్రేతలు మరియు బ్రాండ్ భాగస్వాముల కోసం మునుపెన్నడూ లేనంత అత్యుత్తమ షాపింగ్ వేడుకలను చూసింది అని ప్రకటించింది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 అక్టోబర్ 8 నుండి ప్రారంభమైందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

వెర్షన్ మార్పు చేసిన హార్పిక్ పవర్ ప్లస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు ప్రముఖ లావెటరీ సంరక్షణ బ్రాండ్ హార్పిక్ కొత్త హార్పిక్ ఒరిజినల్ ఫ్రెష్ ను, తమ పవర్ ప్లస్ శ్రేణి కింద, ఇంతకు ముందు లేని ఉత్తమమైన సూత్రీకరణతో విడుదల చేసింది. ఇది కేవలం అయిదు నిముషాలలో టాయ్ లెట్ ను మచ్చలరహితం చేస్తుందని రెకిట్, దక్షిణాసియా-హైజీన్ ప్రాంతీయ డైరెక్టర్ సౌరభ్ జైన్ తెలిపారు. పవర్ ప్లస్ శ్రేణి మూడు అదనపు పరిమళాలు-స్పార్క్లింగ్ లెమన్, రిఫ్రెషింగ్ మెరైన్, జాయ్ ఫుల్ జాస్మిన్ లో లభిస్తోందన్నారు.

శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - సాగర్‌నగర్: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వారాంతపు పూజలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో పెద్ద రుషికొండలో శుక్రవారం ఉదయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రోడ్లో స్థానిక కార్పొరేటర్ నొడగల అప్పారావు 30 లక్షలు వ్యయంతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పోల్ రెడ్డి, ఉప్పులూరు గోపి, అప్పలరాజు, గుర్రాల రాజు, టిడిపి 9వ వార్డు అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర - కూనవరం: విఆర్ పురం, విఆర్ పురం మండల రేకపల్లి గ్రామానికి చెందిన పోడ్తుల రాంబాబు కుమారుడు పోసిబాబు (25) యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. శుక్రవారం ఏడుగురాళ్లపల్లి సంతకు వెళ్ళి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తూ కూనవరం మండలం లింగాపురం చెరువు వద్ద కల్వర్టును ఢీకొట్టి ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. కోతుల గుట్టలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

పొగ లేని పొయ్యిలపై అవగాహన

విశాలాంధ్ర - వై.రామవరం: మండలంలోని తోటకూ రపలెం గ్రామంలో శుక్రవారం క్రాఫ్ జోన్ అగ్రో ఫారెస్ట్ రీ ఆధ్వర్యంలో పొగలేని పొయ్యిలపై సంస్థ డైరెక్టర్ డి.రమేష్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బచల లింగమ్మ, బాబురావు, ఇంచార్జి అచరావు, 12 మండలాలు కో ఆర్డినేటర్‌లు డి. కిరణ్ కుమార్, అర్జునరావు, అన్నపూర్ణ, శంకర్ రెడ్డి, ఎం.నవీన్ కుమార్, సుందరయ్య, రామారావు దొర, గీత, వినోద్ పాల్గొన్నారు.

చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షలు

విశాలాంధ్ర - రాంబిల్లి: పాఠశాల విద్యార్థులలో పోటీ తత్వము, శాస్త్రీయ అవగాహనకు సైన్స్ పట్ల ఆసక్తి పెరగడానికి జన విజ్ఞాన వేదిక వారి చెకుముకి పరీక్ష ఎంతో దోహదం చేస్తుందని శనివారం రాంబిల్లి కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ జి.ప్రమీల పేర్కొన్నారు. తమ పాఠశాల నుంచి 55 మంది విద్యార్థులు చెకుముకి పాఠశాల స్థాయి పరీక్ష రాశారని తెలియజేశారు. ఈ పరీక్షలు నిర్వహణలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా దీపావళి జరుపుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పర్యావరణ హితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో గ్రీన్ దివాళి పోస్టర్‌ని ఏయూ విద్య విభాగం విద్యార్థులతోకలసి ఆయన ఆవిష్కరించారు. పర్యావరణహితంగా పండుగలను నిర్వహించాల్సిన ప్రాధాన్యతను తెలియజేసే విధంగా పోస్టర్లతో విద్యార్థులు అవగాహన కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

36 మంది ఎస్ఐలకు బదిలీలు...

భారీగా బదిలీలపై కొందరికి గుబులు...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్, క్రైమ్ నియంత్రణకు క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్లకు బదిలీలు జరిగాయి. కొంతమందికి ఇష్టంగా, మరి కొంతమందికి కష్టంగా ఈ బదిలీలు జరిగాయని ప్రచారం జరుగుతుంది. డిసిపిలు ఏసీపీలతో చర్చించి పనితనమే ఆధారంగా నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ పోస్టింగ్ ఇచ్చారని తెలుస్తుంది. విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 36 మంది సబ్ ఇన్స్పెక్టర్ల ను బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ. రవి శంకర్ శుక్రవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. కును బిల్లి శ్రీను 2 టౌన్ క్రైమ్ నుండి ద్వారక పోలీస్ స్టేషన్ లాండ్ ఆర్డర్ కు బదిలీ చేశారు. ఆనందపురం లాండ్ ఆర్డర్ లో పనిచేస్తున్న వి. నర్సింహ మూర్తిని దిశా మహిళా పోలీస్ స్టేషన్‌కు, 3 టౌన్ లాండ్ ఆర్డర్‌లో పనిచేస్తున్న డిక్కల రామును పెందుర్తి లాండ్ ఆర్డర్‌కు, ఆరిలోవ లాండ్ ఆర్డర్‌లో పనిచేస్తున్న జి మోహన్ రావు పిసిఆర్‌కు, ఆరిలోవ క్రైమ్‌లో పనిచేస్తున్న టి. రుక్మంగద రావును స్టీల్ ప్లాంట్ క్రైమ్‌కు, ఎం భరత్ కుమార్ రాజును పద్మనాభం లాండ్ ఆర్డర్ నుండి సిటీ టాస్క్ ఫోర్స్‌కు, ఎం శ్రీనివాసరావును 2 టౌన్ లాండ్ ఆర్డర్ నుండి దిశా మహిళా పోలీస్ స్టేషన్‌కు, అంపోలు మన్మధరావును ఆనందపురం క్రైమ్ నుండి గాజువాక క్రైమ్‌కు, పప్పల పాపారావును కంచరపాలెం ట్రాఫిక్ నుండి సి ఎస్ బీ కి, అరసాడ హరికృష్ణను 1 టౌన్ లాండ్ ఆర్డర్ నుండి గాజువాక లాండ్ ఆర్డర్‌కు, ఎం.రఘురాం ఆనందపురం ట్రాఫిక్ నుండి ఎంవీపీ క్రైమ్‌కు, డివిల్లి కాంతారావు ఎయిర్ పోర్టు క్రైమ్ నుండి దిశా మహిళా పోలీస్ స్టేషన్‌కు, అర్జీ విజయ్ కుమార్ 2 టౌన్ లాండ్ ఆర్డర్ నుంచి గాజువాక ట్రాఫిక్‌కు, దానా విశ్వనాథం పీఎం పాలెం లాండ్ ఆర్డర్ నుండి 1 టౌన్ ట్రాఫిక్ కు, గుడిశెట్టి అప్పారావు ఆరిలోవ లాండ్ ఆర్డర్ నుండి మల్కాపురం ట్రాఫిక్ కు, ఆర్ హెచ్ ఎన్ ఎస్ వి కుమార్ ఆరిలోవ ట్రాఫిక్ నుండి సి ఎస్ బి కి, ఎస్ సోమరాజు పీఎం పాలెం లాండ్ ఆర్డర్ నుండి పి ఎస్ ఆర్ కి , కొండవీటి సురేష్ కుమార్ ఎంవిపి క్రైమ్ నుండి పీఎం పాలెం లాండ్ ఆర్డర్ కు, సిరికి రమణమూర్తి ద్వారకా ట్రాఫిక్ నుండి 1 టౌన్ క్రైమ్ కు, కాపురావు శ్యాంసుందర్ ఆనందపురం లాండ్ ఆర్డర్ నుండి న్యూ పోర్ట్ ల్యాండ్ ఆర్డర్ కు, కూన నిమ్ రాం బాబు మహారాణిపేట క్రైమ్ నుండి ఆనందపురం క్రైమ్ కు, పి శ్రీనివాసరావును1 టౌన్ క్రైమ్ నుండి గాజువాక లాండ్ ఆర్డర్ కు, పైడి అప్పలనాయుడు గాజువాక ట్రాఫిక్ నుండి మహారాన్ పేట లాండ్ ఆర్డర్ కు, ఎస్ నర్సింగరాజు గోపాలపట్నం క్రైమ్ నుండి సిఎస్ బీ కి, డెంకాడ శ్రీనివాసరావు మహారాణపేట లాండ్ ఆర్డర్ నుండి దువ్వాడ లా అండ్ ఆర్డర్ కు, ఎన్ వెంకట భాస్కరరావు 1 టౌన్ ట్రాఫిక్ నుండి దువ్వాడ ట్రాఫిక్ కి, అలమండ మన్మధరావు న్యూ పోర్టు లాండ్ ఆర్డర్ నుండి పీఎం పాలెం లాండ్ ఆర్డర్ కు, పిన్నింటి తమ్ము నాయడు ను మరో ఏడాది పాటు పిసిఆర్ లోనే కొనసాగించారు. లబ్బా శ్రీనివాసరావు స్టీల్ ప్లాంట్ క్రైమ్ నుండి సైబర్ క్రైమ్ కు, పందిరి శివ ఎయిర్ పోర్టు లాండ్ ఆర్డర్ నుండి ఆనందపురం లాండ్ ఆర్డర్ కు, గంట్యాడ సంతోష్ 1 టౌన్ లాండ్ ఆర్డర్ నుండి ఆనందపురం లాండ్ ఆర్డర్ కు, జామి సురేష్ పెందుర్తి లా అండ్ ఆర్డర్ నుండి పద్మనాభం ల్యాండ్ ఆర్డర్ కు, ఏలూరి అప్పలరాజు ద్వారక లా అండ్ ఆర్డర్ నుండి ఆనందపురం ట్రాఫిక్ కి, ఎం సుదర్శన రావు మల్కాపురం ట్రాఫిక్ నుండి పీఎం పాలెం లాండ్ ఆర్డర్ కు, ఉయ్యాల రూపవతి ని దిశ పోలీస్ స్టేషన్ లోనే మరో ఏడాది కొనసాగించారు. కె శంకర్రావు ను సిటీ టాస్క్‌ఫోర్స్ నుంచి 2 టౌన్ లాండ్ ఆర్డర్ కు బదిలీ చేశారు. డిసిపిలు ఏసీపీలు సిఐలు తక్షణం ఈ బదిలీల ఉత్తర్వులను అమలు చేయాలని సిపి పేర్కొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

వైకాపా ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు

వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి వైకాపా ప్రభుత్వానికి రెండు కళ్ళని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని కుదుము సారి పంచాయతీ లో ఆ పంచాయతీ సర్పంచ్ బోండా కాంతమ్మ వార్డు సభ్యుడు బోండా సింహాచలంలో ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె ముందుగా కోట గున్నల, నిమ్మపాడు తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుదుము సారి పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీలో నెలకొన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పంచాయతీ కేంద్రంలో సచివాలయ, రైతు భరోసా, వెల్నెస్ కేంద్ర భవన నిర్మాణాలు నేటికీ పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాల రూపంలో అందించిన ఆర్థిక సాయాన్ని గణంకాలతో సహా వివరించే ప్రయత్నం చేశారు. ఈ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి చేసిన మేలుపై అవగాహన కల్పించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రతి కుటుంబానికీ మేలు చేసి భరోసాగా నిలవడమే లక్ష్యంగా పనిచేసిందని చెప్పారు. వైకాపా కు ఓటు వేశారా, లేదా, తన పరా బేధం లేకుండా రాజకీయ పార్టీలక తీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. అందులో పారదర్శకతను చూపించిన మొట్టమొదటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చెప్పేందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గెమ్మిలి పార్వతి, ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఉప సర్పంచ్ కోటి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియ పుష్పలత, తమ్మెంగుల సర్పంచ్ సమితి లక్ష్మయ్య, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూరు బాబు, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, చింతపల్లి ఎంపీటీసీ దాసరి ధారలక్ష్మి, సచివాలయ కన్వీనర్ బచ్చల బొజ్జన్న దొర, సాగిన శ్రీరాములు, గబులంగి మోహన్, శ్రీను, నాయకులు యోసెఫ్, సుబ్బారావు, వార్డ్ మెంబర్ ముచ్చల రమేష్, బాలరాజు, అప్పన్న, సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వ సభ సమావేశం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల కేంద్రం లో గల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం లో స్థానిక ఎంపీపీ అరిసేల సీతమ్మ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వ సభ సమావేశం వాడి వేడిగా జరిగింది, ఈ సర్వసభ సమావేశంలో ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్పర్సన్ సుభద్ర హాజ రయ్యారు. ఈ సమావేశం మొదటిగా విద్యాశాఖ వైద్య ఆరోగ్య శాఖల తీరు పై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయ పాలన లేకుండా ఉపాధ్యాయులు విధులు నిర్వహి స్తున్నారని మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత బడులకు ఉండకుండా గృహాలకు వచ్చేస్తున్నారని సభ్యులు విద్యాశాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ తీరు సైతం అదే పద్ధతిలో కొనసాగుతుందని సభ్యులు మండిపడ్డారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పథకాల వివరాలను వివరించారు. ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు మండల కేంద్రంలో నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి విధులకు హాజరవ్వాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాకవరమైన చర్యలు తప్పవని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో గల పలు ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాలలో విధులకు హాజరు కావడం లేదని మైదాన ప్రాంతం నుండి వచ్చిన 98 డీఎస్సీ ఉపాధ్యాయులు కొంతమంది విధులు నిర్వహించకుండా, పదవ తరగతి పాస్ అయిన వారిని సెల్ఫ్ విద్యా వాలంటీరీగా నియమించుకుని విధులకు హాజరుకాకుండా గృహాల్లో ఉండిపోవడం ఎంతవరకు సమంజసం అనిఆమె ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోగల ఆశ్రమ పాఠశాలలో విద్యా బోధన సరిగ్గా లేదని, వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా పెట్టడం లేదని, సబ్జెక్టులు వారిగా ఉపాధ్యాయులు విద్యాబోధన సరిగ్గా చేయటం లేదని ఆమెకు పలు ఫిర్యాదులు వస్తున్నాయని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో జలజీవన్ మిషన్ నిర్మాణ పనులు సక్రమంగా జరగట్లేదని తూతూ మంత్రంగా పనులు చేపట్టి బిల్లులు మార్పిడి చేస్తున్నారని సంబంధించిన ఆర్డబ్ల్యూఎస్. ఏ ఈ సాయి కృష్ణ పై అసహనం వ్యక్తం చేశారు. 23 పంచాయతీ పరిధిలో జేజేఎం స్కీమ్ ద్వారా నిర్మాణ పనులను ఎంపీడీవో పరిరక్షించాలని ఏ గ్రామానికి పనులు ఎంత మేర నిర్మాణం జరిగిందో నిర్ధారించాలని ఆమె ఎంపీడీవో కిరణ్ కుమార్ కు ఆదేశించారు. ఈ పర్యవేక్షణకు వెళ్లిన అధికారులు సంబంధించిన పంచాయతీల ప్రజా ప్రతినిధులను సమక్షంలో జరపాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించినప్పటికీ ఆయా శాఖల అధికారుల సమాధానాలు పొంతన లేకపోవడంపై అధికారుల తీరుమార్చుకోవాలని మండల కేంద్రంలో ప్రజలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆమె ఆదేశించారు, అంతకు ముందు ఎంపీటీసీలు సర్పంచులు జీవో నెంబర్ 3ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసారు, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రివ్యూ పిటిషన్ తక్షణమే పెట్టాలని సభ్యులు తెలిపారు. ఈ సర్వసభ సమావేశ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - హుకుంపేట : కుల, మత పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, జగనన్న పాలనలో ప్రతీ పేదవాడికి మేలు జరిగింద ని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి, పల్లెకు పోదం. కార్యక్రమం లో భాగంగా మండలంలోని డీ.చింత లవీధి, దాలి గుమ్మడి, గూడ గ్రామల్లో శుక్రవారం ఆయన పర్య టించారు. ఈ మేపథ్యంలో గూడ సచివాలయ కేంద్రాంలో సంక్షేమ పథకాల బోర్డు అవిస్కారించిన అనంతరం పార్టీ జెండా అవిస్కారించారు. అయ గ్రామల్లో రాష్ట్రానికి జగనే ఎందుకు కావలి అనే కరపత్రాలు అవిస్కారించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలు సుకున్నారు. గిరిజనుల కష్టా సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగనన్నతోనే రాష్ట్రానికి మంచి భవి ష్యత్ ఉందని ఆయన అన్నారు. గిరి జన ప్రాంతంలో పథకాలు అందించ డమే కాకుండ గ్రామల అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింద ని అన్నారు. అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత సిఎం జగ న్మోహన్ రెడ్డి మాత్రామే పేదలకు అటవి హక్కుల పత్రాలు పంపిణి చేశారని అన్నారు. ఇలాటి గొప్ప కార్యక్రమాలు దేశానికి ఏ ప్రభుత్వం చేయటం లేదని అన్నారు. సచివాలయవ్యవస్థ బట్టి గ్రామ స్థాయిలోనే ప్రజలకు కావల్సిన అన్ని పథకాలు అందుతున్నాయని అన్నారు. గిరిజ నుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రేగం మత్య లింగం,ఎంపిడీవో వెంకటరా వు, జేసీ యాస్ మండల ఇంచార్జీ కె రామకృ ష్ణా. వాణిజ్యా విభాగం జిల్లా అధ్య క్షుడు ఓ.సామ్యేల్, కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దిలీఫ్ కుమార్, మండల వైస్ఎంపిపి ప్రియంక, పార్టీ గౌరవ అధ్యాక్షులు జి చినసత్యం, నాయకులు కే.కోటిబాబు, అనిల్ పాల్గోన్నారు.

5వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కొమ్మది : నియోజకవర్గం ఐదవ వార్డ్ నగరంపాలెంలో గడపగడపకు ప్రోగ్రాం భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మొత్తంశెట్టి శ్రీనివాసరావు గారికి మధురవాడ ఏరియా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది 2014 ఫిబ్రవరి 15వ తారీఖున మధురవాడ హైవే నుంచి నగరంపాలెం 80 ఫీట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. అప్పుడు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులుగా ఉన్నారు. ఇప్పటి వరకు ఆ రోడ్డు పూర్తవలేదు ఎప్పటికైనా మీరే శాసన సభ్యులుగా ఉన్నారు కాబట్టి ఆ రోడ్డు పూర్తి చ చేయాలని సిపిఐ తరుపున ఇవ్వడం జరిగింది నగరంపాలెం చెరువు అలాగే బొట్టు వారి పాలెం ఊరు వెనకాతులు ఉన్న చెరువు వాకింగ్ ట్రాక్ ఫర్ కింద తయారు చేయాలని సిపిఐ పార్టీ మధురవాడ ఏరియా కార్యదర్శి వి.సత్య నారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు బేగం సిపిఐ నాయకులు జి.వేలంగణరావు, బి.బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ప్రకాష్ ధన్వంతరి జయంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రి నందు ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వి.కె. నరసింహారావు, రామసీత దంపతులు వేద పండితుల శాస్త్రోక్త మంత్రోచ్చారణల నడుమ ధన్వంతరి హెూమం ఘనంగా నిర్వహించారు. సర్వజనుల ఆరోగ్యం సుభిక్షంగా ఉండాలని గత కొన్ని సంవత్సరాలుగా ధన్వంతరి జయంతి రోజున హెూమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు భారతదేశంలో ప్రముఖ అష్ట వైద్యశాలగా గుర్తింపు పొందిన కేరళ లోని పూ%శీ%తొట్టం ఆయుర్వేదాశ్రమ్ ఫౌండర్ అండ్ మెడికల్ డైరెక్టర్ పి.ఎమ్.ఎస్ రవీంద్రనాథ్, తమిళనాడు కోయంబత్తూరు లోని సాయిగ్రామ్ ఆయుర్వేద హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.ఎమ్.ఎస్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆయుర్వేదం మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప సంపద అని, ఆయుర్వేదం మనిషి ఆరోగ్యకరమైన జీవన విధానానికి దారి చూపే దిక్సూచి అని, ప్రపంచ దేశాలు కూడా ఆయుర్వేద వైద్య ఆవశ్యకతను గుర్తించి వైద్య విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆయుర్వేదంతో మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని, అనేక అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం మాత్రమే సరైన సమాధా నమిస్తుందని తెలిపారు. ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వి.కె. నరసింహారావు మాట్లాడుతూ ధన్వంతరి జయంతి రోజున ఆయుర్వేదంలో విశిష్ట సేవలందించిన వారిని సన్మానించడం ఎంతో ఆనందదాయకమని, కేరళ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన ఆయుర్వేద వైద్యాన్ని ఇక్కడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ఆయుర్వేద చికిత్సాలయం స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి. హెచ్. విజయ్ ప్రకాష్, సమీరా, శ్రీ ప్రకాష్ ఆయుర్వేద చికిత్సాలయం ప్రధాన వైద్యులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - ఎటపాక : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక యూ.టి.ఫ్ జిల్లా కార్యదర్శి కృషయ్య సమక్షం లో శుక్రవారం యూటిఫ్ మండల కార్యాలయంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా యస్.వి.వి.సాగర్ ప్రధాన కార్యదర్శిగా కే.శ్రీనివాస్‌ను గౌరవ అధ్యక్షులు గా పునెం నాగేశ్వర రావు కోశాధికారిగా ప్రభాకర్ మహిళా సహాయ అధ్యక్షురాలుగా షేక్ జహిదా బేగం సహాయ అధ్యక్షులుగా కాటం హరినాథ్ లను ఎన్నుకోన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ వైయస్ఆర్ సీపీ ప్రతిపక్షం ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలను అమలుచేయడం పూర్తిగా విఫలం అయిందన్నారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట మర్చి పోయిందని ఎద్దేవా చేశారు. ఏజన్సీ ప్రాంతంలోని మెగా డి.ఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. అధికారం లోకి వచ్చి నాలుగున్నర ఎండ్లు అవుతున్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయలేదు అని అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి.ఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి అని కోరారు.

ఆశ్రమ విద్యార్థులకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం బంధ ఆశ్రమ పాఠశాలలో ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ రవీంద్రనాథ్ విద్యార్థులకు గిఫ్ట్‌గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ కాంతా స్వాతి, ప్రజాశక్తి రిపోర్టర్ వి రాజన్న దొర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రాచపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం రాచపల్లి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హత ఉన్న లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సీతామాలక్ష్మి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు మాజీ డిసిసిబి డైరెక్టర్ భద్రాచలం రాచపల్లి మాజీ సర్పంచ్ పెట్ల దొరబాబు వైస్ ఎంపీపీ రాజారావు రావన్నపాలెం సర్పంచ్ అయ్యప్ప చామంతి పురం సర్పంచ్ బొడ్డు గోవింద, చిటికెల రమణ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెకుముకి సంబరాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మాకవరపాలెం మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలల్లో మరియు కేజీబీవీ 8,9,10 తరగ తులు విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఎంఈఓ పిఎస్ఎన్.మూర్తి అన్నారు. ఈ టెస్టులో సుమారు 400 ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి పాఠశాల నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఏపికి మళ్ళీ జగన్ కావాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో వాకపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్య మంత్రి గా జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు. జేసిఎస్ కన్వీనర్ల వాలంటీర్ల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో పలు గృహాలను సందర్శించి మళ్ళీ సీఎంగా జగన్ ఎందుకు కావలో మాట్లా డుతూ కరపత్రాలు రశీదు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రీ సత్యం, మండల అధ్యక్షులు బూరె బాబురావు, కన్వీనర్ కె.వి.రమణ, యువ నాయకులు కర్రి సూరినాయుడు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం పద్ధతిలో కూరగాయలు వేయడం వలన నిరంతరం ఆదాయము

విశాలాంధ్ర - చోడవరం : జిల్లా ప్రకృతి వ్యవసాయంలో ఏ.టి.ఎం. పద్ధతిలో కూరగాయలు వేయడం వలన నిరంతరం ఆదాయం పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ పరిపాలన నిపుణులు (డి.ఎల్.ఎం.పి) ఆర్.వి స్వామి నాయుడు తెలియజేశారు. చోడవరం మండలం ఖండేపల్లి గ్రామంలో క్యాడర్ ఫీల్డ్ లో ఏటీఎం మోడల్ శుక్రవారం వేయించారు. ప్రకృతి 20 సెంట్లు విస్తీర్ణంలో సుమారు 23 రకాలు కూరగాయలు, ఆకుకూరలు, దుంప జాతి, తీగజాతి, మొదలగు కూరగాయలు వేసుకోవడం వలన వేసిన నుండి ఆకుకూరల నుండి మొదలైన కూరగాయలు దుంప జాతి తీగజాతి నుండి నిరంతరం ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ప్రతి క్యాడర్‌తో పాటుగా రైతులు ఈ విధానాలను ఆచరించి నిరంతరం ఆరోగ్యకరమైన కూరగాయలు పండిస్తూ నిరంతరము ఆదాయం పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల సిబ్బంది పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలు దశ దిశలా విస్తరించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్య నభ్యసించే విద్యార్థులు సేవలు దశ దిశలా విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ జె.విశ్వనాథన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాంలు అన్నారు. భారత్ స్కౌట్స్, గైడ్స్ జాతీయ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో విద్యార్థులు విశ్వనాథన్, సీతారాంలకు ఆవిర్భావ బ్యాడ్జిలను జేబులకు అతికించి అభినందనలు తెలిపారు. ఈ విభాగంలో ఈ ఏడాది ప్రతిభ కనపర్చిన వారికి వీరిరువురు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అంద జేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ విద్యతో పాటు స్కౌట్స్, గైడ్స్ లక్ష్యాలు, ఆశయాలను చేరువయ్యేందుకు ప్రతీ విద్యార్థి ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ క్రమశిక్షణ, అకుంఠిత దీక్షకు మారు పేరైన స్కౌట్స్ మరియు గైడ్స్ రంగంపై విద్యార్థులను ప్రభావితం చేయాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులు, యావత్ సమాజంపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ యూత్ కమిటీ చైర్ పర్సన్ ఎం.హరీష్ కుమార్, ఏఎస్ ఓ.సి.షరీఫ్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ విశాఖ జిల్లా కన్వీనర్ కె.ఎల్లయ్య,గైడ్ కెప్టెన్ సుజాత, విద్యార్థులు పల్లవి, గౌతమి, సాగరిక, దీపిక, జస్వంత్, శివయోగి, చరణ్, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - దేవీపట్నం : రామ కృష్ణ మిషన్, రాజమహంద్రవరం వారిచే స్థానిక రంపచోడవరం మండలం, సిరిగిందల పాడు లోగల రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అవరణములో 12.11.2023 ఆదివారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం, పరమ హంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారిచే కంటి వైద్య శిబిరం మరియు డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎండీడీఎం, న్యూరో గారిచే ఫిట్స్ మూర్ఛ వైద్య శిబిరం నిర్వహించబడునని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజి మహారాజ్ తెలిపారు, ఈ శిబిరం లో కంటి పరీక్షలు ఉచితం గా చేసి, అవసరమైన వారికి మందులు, కళ్ళ జోళ్లు, ఇవ్వనున్నట్లు స్వామీజీ తెలియ చేసినారు, అలాగే కంటి ఆపరేషన్లు (కాటరాక్ట్) అవసరమైన వారికి పరమ హంస యోగానంద నేత్రలయ వేమాగిరి, తరలించనున్నట్లు స్వామీజీ తెలిపారు, కంటి ఆపరేషన్లు నిమిత్తం వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలెను, అలాగే ఫిట్స్ రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులు ఇస్తామని మందులకు వచ్చు వారు తప్పనిసరిగా వాడిన మందులు మరియు మందుల చీటిలు తీసుకుని రావాలని, ఈ అవకాశాన్నీ రోగులు సద్వినియోగ పరచుకోవాలని స్వామీజి తెలిపారు, సామాన్య రోగములు కూడ చూడబడును అని స్వామీజి తెలిపారు ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగ పరుచుకోవాలని స్వామీజీ తెలిపారు.

ప్రజారక్షణ భేరీ బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - వి.మాడుగుల : అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈ నెల 15 వ తేదీన విజయవాడలో సిపిఎం అధ్వర్యంలో జరుగుతున్న ప్రజారక్షణ బేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం మాడుగుల పంచాయతీ గదబురులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి ప్రజారక్షణ బేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరారు. విజయవాడలో ఈ నెల 15జరుగు సిపిఎం ప్రజారక్షణ బేరి మోగిస్తుంది అందరూ కదిలి రండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో శిరగం రాజు. టుకూరు సోమనాయుడు, భూలోక కుమ్మరి వెంకటేష్, ఓంద్రు కొండమ్మ, ఎంగిలి భూలోకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగన్ ఎందుకు కావాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 89వ వార్డ్ లో పశ్చిమ నియోజకవర్గ సమన్వ యకర్త ఏపి.ఎంఎస్.ఎం.ఈ.డిసి. చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. 92 వ వార్డు 458 సచివాలయం పరిధిలోగల ఎస్సీ బీసీ కాలనీలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బెహరా భాస్కరరావు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన గడపగడపకు వెళ్లి మళ్లీ సీఎంగా జగన్ ఎందుకు కావాలో అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కుమారి కళ్యాణ మండపంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 92 వ వార్డు 459 సచివాలయానికి సంబంధించి ఆర్పీలు, వాలంటరీలు, గృహసారధులు, కన్వీనర్లు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, కంపర కోటీశ్వరరావు, నీలాపు శ్రీనివాసరెడ్డి, బల్ల రమణ, కంపర రామకృష్ణ, భీమయ్య, ఎద్దు దేవుళ్ళు, కంపర కనకరాజు, సీరపు రెడ్డి, సాలాపు రమణ, సాలాపు దుర్గాప్రసాద్, సీరపు శంకరరావు, కరణం సింహాచలం, జలగం నాగలక్ష్మి, గోల్కొండ సత్యవతి, బోనెల నాగరత్నం, ఆర్పీలు, వాలంటరీలు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

'హలోమాదిగా ఛలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చీడికాడ : నేడు హైదరాబాద్‌లో జరుగు హలోమాదిగా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగల ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్త శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జైతవరం గ్రామంలో పాంప్లెట్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 29 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన వర్గీకరణ అందని ద్రాక్షగా మిగిలిపోయింది అన్నారు ప్రధానమంత్రి మోడీ ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని అన్నారు తమ సమస్యల పరిష్కారానికి అధిక సంఖ్యలో ఎంఆర్పిఎఫ్ కార్యకర్తలు అనుబంధ సంఘ నాయకులు పాల్గొని విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మారేడుపూడి నాగరాజు రావాలి దేవుడుబాబు రావాడ రాము కే పెద్దసంతోష్ కంటిపాము చినసంతోష్ కంటిపాము రాము మంగయ్య కంటిపాము అప్పన్న ఈశ్వరరావు ఏలుసూరి దేముడు తదితరులు పాల్గొన్నారు

జాలంపల్లిలో పశు విజ్ఞానబడి, పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండలం జాలంపల్లి గ్రామంలో కింతలి వల్లాపురం పశు వైద్యాధికారి డాక్టర్ నరేశ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం, పశు విజ్ఞాన బడి కార్యక్రమము నిర్వ హించారు. ఈ శిబిరంలో 16 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, 20 పశువులకు సాధారణ చికిత్స, 10 దూడ పెయ్యలకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకాలు, 185 గొర్రెలకు డీ వార్మింగ్ మందులు పంపిణీ చేశారు. 20 పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 30 వరకు నిర్వహించే బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో పాడి రైతులందరూ తమ వద్ద ఉన్న 4 నెలలు వయసు దాటిన ఆడ పెయ్యలకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణుతూరి దార మల్లేశ్వరి(చిన్ని), ఉపసర్పంచ్ బోర లక్ష్మి(చిన్న), అంబులెన్సు వైద్యాధికారి డాక్టర్ శైలంద్ర, పారా వెట్ కిషోర్, ల్యాబ్ టెక్నిషియన్ కుమారి, పశు వైద్య సహాయకులు చంద్ర రావు పాల్గొన్నారు.

ఏపీ రాష్ట్రం జగన్ జాగీరా

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఫైర్

విశాలాంధ్ర - భీమిలి : ప్రభుత్వ కార్యక్రమానికి, పార్టీ కార్యక్రమానికి తేడా తెలియని గందరగోళంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా ఈ రాష్ట్రనికీ ఏంటీ దుస్థితి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా భావించే ఏపికి జగనే ఎందుకు కార్యక్రమంలో అధికారులు పాల్గొనాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసలు ఇది ప్రభుత్వ కార్యక్రమమా లేక పార్టీ కార్యక్రమమా అని అడిగారు. పార్టీ కార్యక్రమం అయితే ప్రభుత్వ సిబ్బంది పాల్గొనకూడదు అని, ప్రభుత్వ కార్యక్రమమైతే పార్టీ జెండా ఎగరేయకూడదని అన్నారు కానీ ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు ప్రజాప్రతినిధులు పార్టీ జెండా ఎగరేశారు. మరి ఇది ఏ రకమైన కార్యక్రమం అని అడిగారు. జాతీయ జెండా ఆవిష్కరిస్తే.. పౌరులు అందరూ సెల్యూట్ చేస్తారు.. మరి పార్టీ జెండా ఎగరేస్తే అధికారులు సెల్యూట్ చేయాలా చప్పట్లు కొట్టాలఅని అన్నారు ఈ రాష్ట్రానికి ఏమిటీ కర్మ అని ధ్వజమెత్తారు అదేవిదంగా మానమ్మకం నువ్వే జగన్ అని గతంలో చేసిన కార్యక్రమం వైకాపా పార్టీ నినాదమని, ఆ కార్యక్రమంలో కూడా బలవంతంగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారని చెప్పారు. సొంత నియోజకవర్గానికి వెళ్ళేటప్పుడు కూడా బారికేడ్లు లేకుండా వెళ్లలేని దుస్థితి ఈ ముఖ్యమంత్రికి వచ్చిందని, అంత గొప్పగా పాలన ఉందని గంటా నూకరాజు ఎద్దేవా చేసారు.